క్లుప్తంగా

చండూరు ఎస్‌ఐగా వెంకన్న

చండూరు : చండూరు ఎస్‌ఐగా ఎస్.వెంకన్న మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సురేష్‌కుమార్ నల్లగొండ వన్‌ టౌన్‌కు బదిలీ అయ్యారు. సూర్యాపేట సీసీఎస్‌లో పనిచేస్తున్న వెంకన్న ఇక్కడికి వచ్చారు.

కేసు నమోదు

చిట్యాల: పొలంలో గొర్రెలు మేపొద్దని వారించినందుకు దాడి చేసిన గాయపర్చిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు చిట్యాల ఎస్‌ఐ ఎస్.ధర్మా తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల ప్రకారం.. పిట్టంపల్లి గ్రామంలో మెట్టు చంద్రయ్యకు చెందిన పొలంలో అదే గ్రామానికి చెందిన మెట్టు సైదులు సోమవారం గొర్రెలను మేపుతున్నాడు. అదే సమయంలో తన పొలం వద్దకు వెళ్లిన చంద్రయ్య.. తన పొలంలో గొర్రెలను మేపొద్దని వారించాడు. దీంతో గొర్రెలు మేపుతున్న సైదులు కర్రతో చంద్రయ్య తలపై దాడి చేసి గాయపరిచాడు. చంద్రయ్య మంగళవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు సైదులుపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

గద్దర్‌కు నివాళి

నల్లగొండ టూటౌన్ : ప్రజా యుద్ధనౌక గద్దర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మంగళవారం జెడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిశోర్‌కుమార్, కంచర్ల భూపాల్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ వలీ, చీర పంకజ్‌యాదవ్,శరణ్యారెడ్డి, రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, మందడి సైదిరెడ్డి పాల్గొన్నారు.

ఏఈఈలుగా ఎంపికైన నేరడ యువకులు


శ్రీమన్నారాయణ సాయికృష్ణ

చిట్యాల: మండలంలోని నేరడ గ్రామంలో చేనేత కార్మిక కుటుంబాలకు చెందిన ఇద్దరు యువకులు ఏఈఈలుగా ఎంపికైనట్లు మార్కెండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ప్రతినిధి కుకుడాల గోవర్ధన్ తెలిపారు. నేరడ గ్రామానికి చెందిన చేనేత కార్మికులు చెరుపల్లి గోవర్ధన్–కృష్ణవేణి కుమారుడు చెరుపల్లి శ్రీమన్నారాయణ మిషన్ భగీరథ డిపార్ట్‌మెంట్‌లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్‌గా ఎంపికయ్యాడు. అదేవిధంగా చేనేత కుటుంబానికి చెందిన మిర్యాల వెంకటేశం–పద్మ కుమారుడు సాయికృష్ణ నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్‌గా ఎంపికయ్యాడు.

కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా మాట్లాడడం సరికాదు

నార్కట్‌పల్లి : కోమటిరెడ్డి బ్రదర్స్ సహకారంతో గతంలో కాంగ్రెస్ పార్టీ గుర్తుపై ఎమ్మెల్యేగా గెలిచిన చిరుమర్తి లింగయ్య తన స్వార్థం కోసం బీఆర్‌ఎస్ పార్టీలో చేరి, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడడం సరికాదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

చండూరు: మండలంలోని గుండ్రపల్లికి చెందిన మహేశ్వరం వెంకన్న రేషన్ లబ్ధిదారుల నుంచి కొనుగోలు చేసిన 12 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని తన టాటా వాహనంలో తరలించేందుకు యత్నిస్తుండగా.. పక్కా సమాచారం మేరకు మంగళవారం సాయంత్రం ఎస్‌ఐ వెంకన్న తన సిబ్బందితో కలిసి వెళ్లి పట్టుకున్నారు. వెంకన్నపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

వైజ్ఞానిక వర్క్‌షాప్

చిట్యాల: పట్టణంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు సోహాన్ అకాడమీ ఆధ్వర్యంలో మంగళవారం వైజ్ఞానిక వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా అకాడమీ వారు సుమారు లక్షన్నర రూపాయల విలువ గల రోబోటిక్స్ కిట్స్‌ను ఆ పాఠశాలకు అందజేశారు. అనంతరం 7, 8, 9వ తరగతుల విద్యార్థులకు రోబోటిక్స్‌లోని అంశాలను వివదీకరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కె.కరుణాకర్‌రెడ్డి, సోహాన్ అకాడమీ సీఈఓ కొమరగిరి సహదేవ్, కో ఆర్డినేటర్ రమ్య, ఉపాధ్యాయులు కోణం శ్రీనివాస్, ప్రసన్న పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : రోబోటిక్స్‌పై నార్కట్‌పల్లి హైస్కూల్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రోబోటిక్స్ సంస్థ ప్రతినిధిసహదేవ్, ప్రధానోపాధ్యాయుడు రాములు, రామస్వామి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

తల్లిపాల విశిష్టతపై అవగాహన

నల్లగొండ టౌన్: పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రుపాలు పట్టించాలని గైనకాలజిస్టు అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ ఆర్.మంజుల, కార్యదర్శి ఆర్.రాజేశ్వరి, ఉపాధ్యక్షురాలు డా. వసంతకుమారిలు అన్నారు. మంగళవారం స్థానిక ఐఎంఏ భవన్‌లో నల్లగొండ గైనకాలజిస్టు అసోసియేషన్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాలపై బాలింతలకు, గర్భిణులకు, తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో శిశు సంక్షేమ శాఖ అధికారి సక్కుబాయి, సీడీపీఓ నిర్మల, డాక్టర్ సుచరిత, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

సమయపాలన పాటించాలి

నకిరేకల్ : డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటించాలని డీసీహెచ్‌ఎస్ డాక్టర్ మాతృనాయక్ సూచించారు. స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమంలో భాగంగా నకిరేకల్‌లోని ఏరియా ఆసుపత్రిని ఆయన సందర్శించారు. ఆస్పత్రి ఆవరణలో, గేటు బయట అపరిశుభ్రత లేకుండా చర్యలు తీసుకోవాలని వైద్యులను ఆదేశించారు. సూపరింటెండెంట్ డాక్టర్ రాంబాబు, డాక్టర్లు రాజ్‌కుమార్, స్వాతి ఉన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళి

నల్లగొండ టూటౌన్ : తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి కలిగించిన గొప్ప మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మంగళవారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా నల్లగొండ పట్టణంలోని పంచతత్వ పార్కు వద్ద ఉన్న జయశంకర్ విగ్రహానికి బీఆర్‌ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, నిరంజన్ వలీ, చీర పంకజ్‌యాదవ్, మాలె శరణ్యారెడ్డి, రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, తండు సైదులుగౌడ్ పాల్గొన్నారు.

ఆర్డీఓ కార్యాలయంలో..

నల్లగొండ: ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మంగళవారం ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ రవి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

సమాచార హక్కు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో..

నల్లగొండ: ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా మంగళవారం ఆయన విగ్రహానికి సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బొమ్మరబోయిన కేశవులు, కర్నాటి యాదగిరి, కట్ట శ్రీనివాస్, మెండు అఖిల్ రెడ్డి, ఎన్.రాజేంద్రప్రసాద్, శ్రీహరి పాల్గొన్నారు.

నల్లగొండ: ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మంగళవారం జెడ్పీ కార్యాలయ ఉద్యోగులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ఎస్.ప్రేమ్‌కరణ్‌రెడ్డి, బి.శ్రీనివాసరావు, కొప్పు రాంబాబు, కె.నరేందర్‌రెడ్డి, జి.సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నల్లగొండ టౌన్: ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలమాల వేసి నివాళులర్పించారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ, మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు సింగం లక్ష్మీ, చల్ల కోటి, నాగరాజు, మధుసూదన్, పాగాకు నాగరాజు, శ్రీనివాస్, నరేష్, మిర్యాల వెంకట్, సతీష్‌యాదవ్ పాల్గొన్నారు.

నల్లగొండ క్రైం: ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎస్పీ రాములునాయక్ పోలీస్ కార్యాలయంలో పూలమాల వేసి నివాళులర్పించారు. ఏఆర్ డీఎస్పీ శ్రీనివాస్, ఏఓ శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

రామగిరి(నల్లగొండ): నల్లగొండలోని ఎన్జీ కళాశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి కళాశాల సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేష్‌బాబు, పి.రవికుమార్, వెంకట్‌రెడ్డి, శివరాణి, మల్లేషం, బి. అనిల్‌కుమార్, ఎమ్.సావిత్రి, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.


నల్లగొండ టూటౌన్: నివాళులర్పిస్తున్న జెడ్పీ మాజీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, గాదరి కిశోర్


నల్లగొండ క్రైం: మాట్లాడుతున్న ఎస్పీ రాములునాయక్


చిట్యాల: పెద్దకాపర్తిలో..


నల్లగొండ: నివాళులర్పిస్తున్న జెడ్పీ ఉద్యోగులు


మర్రిగూడ : రాంరెడ్డిపల్లిలో..

నల్లగొండ రూరల్: జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మంగళవారం అన్నెపర్తి 12వ బెటాలియన్ కార్యాలయంలో కమాండెంట్ వి.సత్య శ్రీనివాస్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కేవీ.రవిచంద్ర, ఆంజనేయరెడ్డి, షర్మిలాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

నల్లగొండ రూరల్: జయశంకర్ జయంతి సందర్భంగా మున్సిపాలిటీ పార్కులో జయశంకర్ చిత్రపటానికి తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు పన్నాల గోపాల్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. గుండెబోయిన నాగేశ్వర్‌రావు, పులి పాపయ్య, మాలిగ యాదయ్య, కట్ల జగన్నాథం వీరానాయక్ పాల్గొన్నారు.

ఎంజీ యూనివర్సిటీలో..

నల్లగొండ రూరల్: జయశంకర్ జయంతి సందర్భంగా ఎంజీ యూనివర్సిటీలో జయశంకర్ చిత్రపటానికి యూనివర్సిటీ రిజిస్ట్రార్ అల్వాల రవి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వీసీ కొప్పుల అంజిరెడ్డి, మద్దిలేటి, వగ్గు సైదులు, ఆనంద్ పాల్గొన్నారు.

నల్లగొండ రూరల్: జయశంకర్ జయంతి సందర్భంగా ఆర్టీసీ ఆర్‌ఎం కార్యాలయంలో జయశంకర్ చిత్రపటానికి ఆర్‌ఎం ఎం.రాజశేఖర్ పూలమాల వేసి నివాళులర్పించారు. డీవీఎం మాధవి, పీఓ వెంకటేష్, శ్యామలాదేవి పాల్గొన్నారు.

తిప్పర్తి : ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను తిప్పర్తి మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కనగల్: జయశంకర్ జయంతి సందర్భంగా జయశంకర్ పార్కులోని ఆయన విగ్రహానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ దాసరి వెంకన్న పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా ఉపాధ్యక్షులు అప్పల నాగరాజు, మధు, జిల్లా కార్యదర్శి లవ్విశెట్టి రవి, పలగాని సైదులు తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : జయశంకర్ జయంతి వేడుకలను నకిరేకల్‌లో పట్టణ కార్పెంటర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. సంఘం అధ్యక్షుడు చంద్రమౌళి, పన్నాల రాఘవరెడ్డి, లింగాల వెంకన్న, యాసారపు వెంకన్న, చాగోని సైదులు, శిగ శ్రీను, నాగార్జునాచారి, విశ్వేశ్వరాచారి, వెంకటాచారి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

తాటికల్ హైస్కూల్‌లో..

నకిరేకల్ : తాటికల్ హైస్కూల్‌లో జయశంకర్ జయంతి వేడుకలను జరుపుకున్నారు. మండల పంచాయతీ అధికారి అతహర్ పర్వేజ్, హెచ్‌ఎం ప్రజ్ఞాపురం వెంకన్న, కార్యదర్శి రవీంద్రచారి ఉపాధ్యాయులు పండుగ తిరుమలయ్య, మోసంగి హరీష్‌చంద్ర, రాములు, సాగర్ల సత్తయ్య, నర్రా వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

చిట్యాలలో..

చిట్యాల: ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని చిట్యాల ఎంపీడీఓ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ చిత్రపటానికి ఎంపీడీఓ విజయలక్ష్మీ పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా పెద్దకాపర్తి గ్రామ పంచాయతీ కార్యాలయంలో జయశంకర్ జయంతిని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీఓ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి కంచర్ల గౌతంరెడ్డి, మాజీ సర్పంచ్‌లు కందిమళ్ల శిశుపాల్‌రెడ్డి, మర్రి జలంధర్‌రెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకుడు చేకూరి గణేశ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నీలకంఠం లింగస్వామి పాల్గొన్నారు.

శాలిగౌరారం: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ జ్యోతిలక్ష్మి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మునుగోడు: ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను మంగళవారం మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలతోపాటు గ్రామ పంచాయతీల్లో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహసీల్దార్ నరేందర్, ఎంపీడీఓ పూజ, డిప్యూటీ తహసీల్దార్ నరేష్, సూపరింటెండెంట్ విజయభాస్కర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : జయశంకర్ జయంతి వేడుకలను ఎంపీడీఓ కార్యాలయంతోపాటు రాంరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ వద్ద, దామెరభీమనపల్లి ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు. ఎంపీడీఓ జి.చినమునయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేశ్వర్లు, పీఆర్ ఏఈ యశ్వంత్, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్‌రావు, పంచాయతీ కార్యదర్శులు యూసుఫ్, నజీరా తదితరులు పాల్గొన్నారు.


నకిరేకల్ : తాటికల్ హైస్కూల్‌లో..


తిప్పర్తి : ఎంపీడీఓ కార్యాలయంలో..


మునుగోడు : నివాళులర్పిస్తున్న అధికారులు


నల్లగొండ రూరల్: పూలమాల వేస్తున్న గోపాల్‌రెడ్డి

ముత్యాలమ్మ ఆలయ అధ్యక్షుడిగా యోగానందం

నకిరేకల్ : పట్టణంలోని ముత్యాలమ్మ ఆలయ నూతన అధ్యక్షుడిగా గంగాధర యోగానందం నియమితులయ్యారు. ఈమేరకు నకిరేకల్ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మున్సిపల్ పాలక వర్గం, పట్టణ ప్రముఖులు సమావేశమై నిర్వహణ కమిటీని ఎన్నుకున్నారు. ఈ నెల 15న ముత్యాలమ్మ బోనాలు నిర్వహించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, వైస్ చైర్‌పర్సన్ ఉమారాణికృష్ణమూర్తి, మున్సిపల్ కమిషనర్ బాలయ్య, వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

కేతేపల్లి: మండలంలోని కొర్లపహాడ్ టోల్‌ప్లాజా వద్ద 65వ నంబరు జాతీయ రహదారిపై మంగళవారం ఆర్టీఓ, ఆర్టీసీ అధికారులు సంయుక్తంగా వాహన తనిఖీలు నిర్వహించారు. వ్యక్తిగత వాహనం పేరుతో రిజిస్ట్రేషన్ నమోదు చేయించి అక్రమంగా ప్రయాణికులను తీసుకెళ్తున్న వాహనాలను గుర్తించి కేసులు నమోదు చేశారు. జరిమానాలు విధించారు. తనిఖీల్లో ఆర్టీఓ ఖలీల్ ఉల్లా ఖాన్, సూర్యాపేట ఆర్టీసీ డిపో మేనేజర్ ఆర్వీసింగ్, మన్నన్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

తిప్పర్తి: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందాడు. తిప్పర్తి మండలం కంకణాలపల్లి గ్రామానికి చెందిన కంటేకంపు ఎల్లయ్య(50) రేషన్ డీలర్‌గా పనిచేస్తున్నాడు. గత నెల 27వ తేదీన నల్లగొండ నుంచి కంకణాలపల్లి గ్రామం వైపు బైక్‌పై వెళ్తూ దుప్పలపల్లి వద్ద రోడ్డు క్రాస్ చేస్తుండగా.. అతివేగంగా వచ్చి కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఎల్లయ్య తలకు తీవ్ర గాయాలయ్యాయి. అతడిని నల్లగొండలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

బైక్ అదుపుతప్పి..

కట్టంగూర్: బైక్ అదుపుతప్పి తీవ్రంగా గాయపడిన వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం అర్ధరాత్రి మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెన్‌పహాడ్‌మండలం అంజిపురం గ్రామానికి చెందిన అనుముల భిక్షం(55) ఈ నెల 3వ తేదీన పని నిమిత్తం కట్టంగూర్ మండలం పిట్టంపల్లి గ్రామానికి బైక్‌పై వచ్చాడు. పని ముగించుకొని తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా.. పిట్టంపల్లి గ్రామ శివారులోని చెరువు అలుగు వద్దకు రాగానే బైక్ అదుపుతప్పడంతో కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం అతడిని హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆస్పత్రికి సోమవారం అర్ధరాత్రి మృతిచెందాడు. మృతుడి భార్య పూలమ్మ ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్టేషన్ హౌజ్ ఆఫీసర్ రామలింగయ్య తెలిపారు.

నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి


కట్టంగూర్ : మొక్క నాటి నీళ్లు పోస్తున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూర్ : నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కట్టంగూర్ మండల కేంద్రంలో మంగళవారం స్వచ్ఛదనం– పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని క్రీడా ప్రాంగణంలో మొక్కలు నాటి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, మాజీ జెడ్పీటీసీ మాద యాదగిరి, రెడ్డిపల్లి సాగర్, కొంపెల్లి యాదయ్య, మర్రి రాజు, రాములు, శేఖర్, సైదులు, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లి: స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. పచ్చదనం–స్వచ్ఛదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం కేతేపల్లి జెడ్పీ పాఠశాల ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈసందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 48 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి నాగేశ్వరరావు, తహసీల్దారు ఎస్.మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, ఎంపీఓ నాగలక్ష్మి, నకిరేకల్ ఎంఎంసీ మాజీ వైస్ చైర్మన్ ఎం.వెంకట్రాంరెడ్డి, మాజీ ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ టూటౌన్ : నీటి వనరుల వద్ద చెత్తాచెదారం వేయకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ అన్నారు. స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం నల్లగొండ పట్టణంలోని మోతికుంట, వల్లభరావు చెరువు, తాగు నీటి ట్యాంకులు, సంపులు, కులాయిల వద్ద చెత్తాచెదారం, పిచ్చి మొక్కలను తొలగించారు.

మునుగోడు: సీజనల్ వ్యాధులకు గురికాకుండా ప్రతిఒక్కరు తమ ఇంటితోపాటు ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి మురళి సూచించారు. స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మునుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరిశుభ్రతపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాటాడారు. ఎంపీడీఓ పూజ, డాక్టర్ మాధురి, కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

తిప్పర్తి : స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని డీ–39 కాలువ వెంట మొక్కలు నాటారు. ఎంపీడీఓ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపీఓ జానయ్య, ఏపీఓ శిరీష, ఈసీ జుల్ఫేకర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ తరహాలో చండూరును అభివృద్ధి చేస్తా

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

చండూరు : హైదరాబాద్ తరహాలో చండూరు పట్టణాన్ని అభివృద్ధి చేస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. అమృత్ 2.0 పథకంలో భాగంగా చండూరు పట్టణంలో తాగు నీటి సరఫరా కోసం రూ.9 కోట్ల 80 లక్షలతో చేపట్టనున్న పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. చండూరు జెడ్పీహెచ్‌ఎస్‌లో మధ్యాహ్న భోజనం పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. బంగారిగడ్డ గ్రామంలో స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఆయా కార్యక్రమాల్లో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళవెంకన్న, వైస్ చైర్‌పర్సన్‌దోటి సుజాత, వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అనంత శేఖర్‌గౌడ్, మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం, తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

నాంపల్లి : అన్ని రంగాల్లో నాంపల్లి మండలాన్ని అభివృద్ధి చేస్తానని మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అన్నారు. నాంపల్లి, ముష్టిపల్లి, రేఖ్యాతండా, చిట్టంపహడ్ గ్రామాల్లో స్వచ్ఛదనం–పచ్చదనం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ముష్టిపల్లి గ్రామంలో విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించారు. చిట్టంపహడ్ గ్రామం నుంచి తిరుమలగిరి వరకు బీటీ రోడ్డు, చిట్టంపహడ్ నుంచి దామెర వరకు బీటీ రోడ్డు మరమ్మతులకు శంకుస్థాపన చేశారు. మండల కేంద్రంలో తెలంగాణ అమరవీరుల ఆశయాల సంక్షేమ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోరె సాయిరాం అధ్యక్షతన జరిగిన గద్దర్ వర్ధంతి సభలో ఎమ్మెల్యే పాల్గొన్నారు.


చండూరు : అమృత్ పథకం పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

గ్రామస్తుల ఆందోళన

చిట్టంపహడ్ గ్రామంలో రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని గ్రామస్తులు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ఎదుట ఆందోళన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్యదర్శికి పలుమార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని వివరించారు. దీంతో కార్యదర్శిపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజుల్లో గ్రామంలో సమస్యల లేకుండా చేయాలని సూచించారు. విద్యుత్ ఎస్ఈ టి.చంద్రమోహన్, డీఈలు సీహెచ్ విద్యాసాగర్, సుధీర్‌కుమార్, దేవ్‌కుమార్, నర్సింహారెడ్డి, ఏడీఈ సాగర్‌రెడ్డి, ఏఈ శివప్రసాద్, బాల్‌రెడ్డి, తహసీల్దార్ దేవ్‌సింగ్, ఎంపీడీఓ మీనాకుమారి, సింగిల్ విండో చైర్మన్ నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కత్తి రవీందర్‌రెడ్డి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి పాల్గొన్నారు.

శివాలయంలో ఎమ్మెల్యే పూజలు

మునుగోడు: నియోజకవర్గ కేంద్రమైన మునుగోడులోని పురాతన శివాలయంలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, భీమనపల్లి సైదులు, కర్నాటి స్వామి, ఉన్నారు.

మునుగోడు నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

మర్రిగూడ : మునుగోడు నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం శివన్నగూడ నుంచి రామాపురం గ్రామాల మధ్య రూ.5.15కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, శివన్నగూడ–అంతంపేట వాగు హైలెవల్ వంతెనకు రూ.91లక్షల నిధులతో చేపట్టనున్న పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా శివన్నగూడలో రాపోలు యాదగిరి తల్లిదండ్రులు పరమేశ్వర్–పార్వతమ్మ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ కేంద్రం–1, తిరగండ్లపల్లి 33 కేవీ సబ్‌స్టేషన్‌ను ప్రారంభించారు. అనంతరం పలువురికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్‌రావు, మాజీ ఎంపీపీ రాజమణిహరికృష్ణ, మాజీ జెడ్పీటీసీలు సురేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల నిర్మూలనకు కఠిన చర్యలు

చండూరు: మాదకద్రవ్యాలను నిర్మూలించేందుకు పోలీస్ యంత్రాంగం కఠిన చర్యలు తీసుకుంటోందని, మిషన్ పరివర్తన్ పేరుతో గంజాయి సేవిస్తున్న యువతను గుర్తించి కౌన్సిలింగ్ నిర్వహించి మార్పు తీసుకువచ్చేందుకు శ్రీకారం చుట్టామని డీఎస్పీ శివరాంరెడ్డి అన్నారు. ×మిషన్ పరివర్తన్¶ కార్యక్రమంలో భాగంగా చండూరు గాంధీజీ విద్యాసంస్థల్లో మంగళవారం విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఐ అట్టె వెంకటయ్య, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, పులిపాటి రాధిక, కృష్ణయ్య పాల్గొన్నారు.

చిట్యాల: మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా మార్చేందుకు అధికారులతోపాటు ప్రజలంతా సహకరించాలని చిట్యాల ఎస్‌ఐ ఎస్.ధర్మా పేర్కొన్నారు. చిట్యాలలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

నిధులు కేటాయించాలి

చిట్యాల: డిండి ఎత్తిపోతల పథకం డీపీఆర్ ఆమోదించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 9వ తేదీన నల్లగొండలో నిర్వహించనున్న సదస్సును విజయవంతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, బొంతల చంద్రారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాలలో మంగళవారం సీపీఎం మండల సమావేశంలో వారు మాట్లాడారు.

చండూరు(గట్టుప్పల్) : ప్రాజెక్టులు పూర్తి చేయాలని కోరుతూ 9న జిల్లా కేంద్రంలో జరిగే సదస్సును జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.

తపాలా సేవలపై అవగాహన

నాంపల్లి : తపాలా ప్రమాద బీమా, ఆధార్ సర్వీసెస్, కామన్ సర్వీసెస్ సెంటర్ సేవలపై పసునూర్ గ్రామంలో దేవరకొండ పోస్టల్ అధికారి శ్రీనివాస్ ప్రజలకు వివరించారు. జెడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున్‌రావు, దివ్యగోవర్ధన్‌రెడ్డి, తిరుమణి మోహన్ పాల్గొన్నారు.

విరాళాల సేకరణ

నల్లగొండ టౌన్: సీపీఎం కేంద్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం నల్లగొండ పట్టణంలో వయనాడ్ బాధితుల సహాయార్థం విరాళాలు సేకరించారు. సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యుడు సయ్యద్ హాశం, పట్టణ కార్యదర్శి ఎండీ.సలీం దండంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ, సరోజ, నర్సింహ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : కేరళ వరద బాధితుల సహాయర్థం నకిరేకల్ పట్టణంలో సీపీఎం ఆధ్వర్యంలో ముంగళవారం విరాళాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. కందాల ప్రమీల, మండల, పట్టణ కార్యదర్శులు రాచకొండ వెంకట్‌గౌడ్, వంటిపాక వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రేపు ఎన్‌సీసీ సెలక్షన్స్

రామగిరి(నల్లగొండ): జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాలలో ఈ నెల 8వ తేదీన ఎన్‌సీసీ సెలక్షన్స్ జరగనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.సముద్రాల ఉపేందర్, ఎన్‌సీసీ ఆఫీసర్ చిలుముల సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి సంవత్సరం చదివే విద్యార్థులను ఎన్‌సీసీకి ఎంపిక చేయనున్నట్లు పేర్కొన్నారు

సంక్షిప్త సమాచారం

.డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఐదుగురికి జైలు శిక్ష

రామగిరి(నల్లగొండ): డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఐదుగురికి శిక్ష విధిస్తూ స్పెషల్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ధరణికోట రాము మంగళవారం తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ క థనం ప్రకారం.. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఐదుగురిని కోర్టులో హాజరుపరుచగా వారికి మేజిస్ట్రేట్ ఒకరోజు శిక్ష విధించారు.

నూతన కమిటీ ఎన్నిక

నాంపల్లి : ఎల్‌ఎఫ్‌ఎల్ ప్రధానోపాధ్యాయుల సంఘం మండల నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. మండలంలోని ముష్టిపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయు శ్రీధర్‌రెడ్డి మండల అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా పెద్దాపురం ప్రాథమిక పాఠశాల హెడ్‌మాస్టర్ లక్ష్మమ్మను ఎన్నుకున్నారు.

ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షుడిగా వినోద్‌కుమార్

నల్లగొండ టూటౌన్ : బీజేపీ ఎస్సీ మోర్చా నల్లగొండ పట్టణ అధ్యక్షుడిగా మర్రిగూడ గ్రామానికి చెందిన బీపంగి వినోద్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ పట్టణ అధ్యక్షుడు కంకణాల నాగిరెడ్డి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

సుజాతదేవి మరణం బాల సాహిత్యానికి తీరని లోటు



రామగిరి(నల్లగొండ): ప్రముఖ కవయిత్రి డి.సుజాతదేవి మరణం బాల సాహిత్యానికి తీరని లోటని జిల్లాకు చెందిన సాహితీవేత్తలు పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో సుజాతదేవి చిత్రపటానికి వారు నివాళులర్పించారు. డాక్టర్ తండు కృష్ణకౌండిన్య, సృజన సాహితీ అధ్యక్షుడు పెరుమాళ్ల ఆనంద్, డాక్టర్ సాగర్ల సత్తయ్య, మాదగోని శంకరయ్య, శీలం భద్రయ్య, కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

చిట్యాల: మున్సిపాలిటీలోని పదకొండో వార్డుకు చెందిన వివిధ పార్టీల నాయకులు మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొబ్బల రాంరెడ్డి ఆధ్వర్యంలో నకిరేకల్‌లో ఎమ్మెల్యే వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారిలో కల్లూరి నర్సిరెడ్డి, పాశం నవీన్‌రెడ్డి, పోకూరి జగన్, ఎండీ.యాసీన్, నరేష్, శేఖర్, శ్రీనివాస్‌రెడ్డిలతోపాటు మరికొందరు ఉన్నారు.